TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 41 | 3- 5 - 2024 శుక్రవారం | పేజీలు : 6 | వెల.4/-



# బుజ్జగింపులు ఎవరికోసం

## షరియా ఆధారంగా దేశం నడవాలా?

- ముస్లింల పక్షపాతిగా మారిన కాంగ్రెస్
- వ్యక్తిగత చట్టాలను ప్రోత్సిహిస్తున్నారు
- కాంట్రాక్టుల కోసం మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తారా
- ప్రజల ఆస్తుల నుంచి సంపద ఎలా సృష్టిస్తారు
- కాంగ్రెస్ పార్టీని సూటిగా ప్రశ్నించిన అమిత్ షా
- గ్రాండ్ ఓల్డ్ పార్టీని తీవ్ర-వామపక్షానికి అప్పగించేంశారు
- రాహుల్ గాంధీ ఆలోచనా ధోరణి ఏమిటో తెలుస్తోంది
- యూనిఫాం సివిల్ కోడ్‌ని మేము ప్రస్తావించాం
- మా మేనిఫెస్టో ఏమిటో మోదీజి స్పష్టంగా చెప్పారు
- వారి మేనిఫెస్టోని అవుట్ సోర్సింగ్ ఇచ్చారన్న అమిత్‌షా

కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో తయారీని, మైనారిటీలు, వామపక్షాలకు చెందిన వ్యక్తులకు అవుట్‌సోర్స్ చేసినట్లు కనిపిస్తోంది. వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తూ, దేశాన్ని తిరిగి బుజ్జగింపు రాజకీయాలకు తీసుకెళ్లేందుకు గ్రాండ్ ఓల్డ్ పార్టీ.. యత్నిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పలు అంశాలను వెల్లడించారు. బీజేపీ తనకు వ్యతిరేకంగా పోటీ చేసే వారి ఉద్దేశాలను బహిర్గతం చేయడానికి మేనిఫెస్టో అంశాన్ని లేవనెత్తిందని తెలిపారు.

### కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర ఉందన్న ప్రధాని మోదీ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, హోంమంత్రి ఇలా అన్నారు: "దేశంలోని కాంట్రాక్టుల కోసం, మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తామని వారు చెబుతున్నారు. ఎవరు మొదటి అత్యల్పం, గత పనితీరు ఏమిటి, వారికి పని చేయగల సామర్థ్యం ఉందా లేదా, దీని ఆధారంగా లేదామతంఆధారంగాఒప్పందాలు నిర్ణయిస్తారా? దేశాన్ని ఎలా నడపాలనుకుంటున్నారు? దేశ ప్రజలే నిర్ణయించాలి. చాలా కాలం తర్వాత మోదీజీ దేశాన్ని బుజ్జగింపు రాజకీయాల నుంచి బయటికి తీశారు. కాంగ్రెస్‌కు గెలుస్తామన్న విశ్వాసం లేనందున వారు దాన్ని మళ్లీ అదే దిశలో తీసుకెళ్లాలనుకుంటున్నారు అని షా స్పష్టం చేశారు.

### ఆ విషయంలో ఎలాంటి సందగ్ధితా లేదు..

మైనారిటీలకు పంపిణీకి వనరులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై ఎలాంటి సందిగ్ధతా లేదని షా అన్నారు. "ఈ దేశంలోని వనరులపై మైనారిటీలకు, మైనారిటీలలో, ముఖ్యంగా ముస్లింలకు మొదటి హక్కు ఉందని నాటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటన చేశారు. సంపద పంపిణీ విషయానికి వస్తే, అది వనరుల నుంచి మాత్రమే వస్తుంది. ప్రజల ఆస్తులను తీసుకుని ప్రభుత్వం సంపదను పంపిణీ చేస్తుంది. ఇది నిజం కాకపోతే, దీని అర్థం ఏమిటో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని షా కోరారు.

### షరియా ఆధారంగా దేశం నడవాలా?

"చెప్పండి, ఈ కాలంలో ఏదైనా రాజకీయ పార్టీ వ్యక్తిగత చట్టాల గురించి మాట్లాడగలదా? షరియా ఆధారంగా దేశం నడుస్తుందా? ఒకవైపు మా మేనిఫెస్టోలో, మన సంకల్ప పత్రంలో యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావడం గురించి మాట్లాడుతున్నాం. మేము వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తామని కాంగ్రెస్ చెబుతోంది. ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి కాంగ్రెస్ సమాధానం చెప్పాలి' అని షా అన్నారు.

### వారి మేనిఫెస్టో మైనారిటీ, తీవ్ర వామపక్షాలే చేసి ఉంటాయి..

ప్రజల సామాజికఆర్థిక స్థితిని నిర్ణయించడానికీ, తదనుగుణంగా సంపదను పునర్విభజన చేయడానికి సంబంధించి కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఆలోచన అయిన దేశవ్యాప్త ఎక్స్‌రే అంశంపై హోం మంత్రి అమిత్ షా ఇలా అన్నారు.. "అది ఆయన ఆలోచన. ఆ పాత పార్టీ తన మేనిఫెస్టో తయారీని మైనారిటీలకు, తీవ్రవామపక్షాలకు చెందిన వ్యక్తుల కు అవుట్‌సోర్స్ చేసిందనినేనుభావిస్తున్నాను"అనిఅభిప్రాయాన్ని వెల్లడించారు.

# మళ్లీ వాయిదా

## కవితకు దక్కని ఊరట

- బెయిల్ పిటిషన్లపై తీర్పు పోస్టుపోన్
- మే 6న వెలువరిస్తామన్న రౌస్ అవెన్యూ కోర్టు
- ఆశగా ఎదురుచూసిన బీఆర్ఎస్ నేతలు




ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఊరట లభించలేదు. ఆమె బెయిల్ పిటీషన్లపై తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. మే 6వ తేదీన తీర్పు ఇస్తామని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం తెలిపింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ బెయిల్ పిటీషన్లపై తుది ఉత్తర్వులు అదే రోజు ఇస్తామని న్యాయమూర్తి వెల్లడించారు.

### బెయిల్ ఇవ్వొద్దు అంటున్న సీబీఐ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై తీర్పు వస్తుందని ఆ పార్టీ నేతలు ఆశగా ఎదురుచూశారు. ఈ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టు జుడీషియల్ కస్టడీ విధించింది. కేసు విచారణలో భాగంగా ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. దీంతో తనకు రెగ్యులర్ బెయిల్ కావాలని కవిత రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కవిత బెయిల్ పిటీషన్లపై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఇదివరకే విచారణ చేపట్టింది. కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, ఆమె తరపు న్యాయవాదులు న్యాయస్థానానికి విన్నవించారు. అయితే.. సీబీఐ మాత్రం కవితకు బెయిల్ ఇవ్వవద్దని కోర్టుకు తెలిపింది. ముఖ్యంగా లిక్కర్ కేసులో కవిత కీలకమైన వ్యక్తిగా ఉన్నారని సీబీఐ పేర్కొంది. బెయిల్‌పై ఈడీ, సీబీఐ, ఆమె తరపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మే రెండో తేదీన తీర్పు వెల్లడిస్తామని ముందుగా తెలిపింది. కాగా, ఈ రోజు న్యాయ స్థానం ఆ తీర్పును మే 6కు వాయిదా వేసింది.

# తెలంగాణలో బిజెపి ఆటలు సాగనివ్వబోం

## కేసులకు భయపడేదే లేదు : రేవంత్ రెడ్డి



బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లోక్?సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్?లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు. దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని ఆయన దుయ్యబట్టారు. రైతుల పోడు భూముల సమస్యలపై కేసీఆర్ దృష్టి పెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఇక్కడి ప్రాంతంలో విద్యాభివృద్ధికి బీజేపీ ఎటువంటి కృషి చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో గోండులకు బీజేపీ స్థానం ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గోండులు, లంబాడ హక్కులను కాపాడలేదని మండిపడ్డారు. ఇంతవరకు ఆదిలాబాద్ లోక్‌సభ టికెట్‌ను మహిళలకు ఏ పార్టీ ఇవ్వలేదని, తొలిసారిగా ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను మహిళలకు కేటాయించినట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# సింగరేణి ఏరియాలో మరిన్ని పరిశ్రమలు

- ఎన్నికల ప్రచారంలో మంత్రి దుద్దిళ్ల హామీ
- సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పని దినాలు పెంచుతాం



కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి కార్మికుల ఇన్ కమ్ ట్యాక్స్ స్లాబ్ సవరిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బొగ్గు ఉపరితల గని గేట్ మీటింగ్‌లో మంత్రి మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం అన్నారు.
అనంతరం రామఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో సమావేశం అయ్యారు. ఎన్నికల కోడ్ రాకముందే ఉపాధి హామీ వేతనం పెంచాలనే ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పని దినాలతో పాటు వేతనాలను కూడా పెంచుతామని చెప్పారు.

# అమిత్ షా ఫేక్ వీడియో!

## తెలంగాణలో ముగ్గురు అరెస్ట్

- అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి
- ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్
- అస్సోంలో ఇద్దరు, మహారాష్ట్ర, ఢిల్లీలో ఒక్కొక్కరు అరెస్ట్
- కేసులో సీఎం రేవంత్ సహా పలువురు కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ పోలీసుల నోటీసులు

రాజకీయాల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ పోలీసులు సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులకు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఢిల్లీ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్ చార్జి సతీష్‌తో పాటు నవీన్, తస్లీమాను అరెస్ట్ చేశారు.

### ఏడుగురి అరెస్టు..

అమిత్‌షా ఫేక్ వీడియో కేసులో ఇప్పటికే ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణలో ముగ్గురు , అస్సోంలోఇద్దరు,మహారాష్ట్ర,ఢిల్లీలో ఒక్కొక్కరిని అరెస్ట్ చేశారు. కాగా, ఈ కేసులో తెలంగాణ సీఎం రేవంత్ సహా వివిధ రాష్ట్రాల్లోని 15 మంది కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇక నోటీస్ అందుకున్న రేవంత్ రెడ్డి ఢిల్లీ పోలీసులకు సమాధానం ఇచ్చారు. తాను అధికార సీఎం,వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డి పేరుతో రెండు సోషల్ మీడియాలు రన్ చేస్తున్నానని, తెలంగాణ సోషల్ మీడియాతో తనకు ఎటువంటి సంబంధాలు లేవని తేల్చిచెప్పారు.

# బీజేపీ కనుసన్నుల్లోనే ఈసీ పని చేస్తోంది.. కేటీఆర్



మోదీ, అమిత్ షా మత వైషమ్యాలను రెచ్చగొట్టేలా మాట్లాడినా ఈసీ చర్య తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మోదీ దారుణంగా మాట్లాడినా ఈసీ కనీసం స్పందించలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశాన్ని కేటీఆర్ నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ఔ% స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుందని, బీజేపీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మోదీ దారుణంగా మాట్లాడినా కనీసం ఈసీ స్పందించలేదన్నారు. 20 వేల పైచిలుకు ప్రజలు ఈసీకి ఫిర్యాదు చేసిన కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా భయపడి నడ్డాకు లేఖ రాశారన్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శ్రీరాముని బొమ్మ పట్టుకొని ప్రచారం చేశారని ఫిర్యాదు చేసిన చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆ కేసులో ఆధారాలున్నాయి

- సీబీఐ దగ్గర సాక్షాలున్నాయి
- ముందు సీబీఐకి ఇద్దామన్నారు
- ఆ తర్వాత పట్టించుకోలేదు
- కడప జిల్లా ఎన్నికల ప్రచారంలో షర్మిల ఆగ్రహం

కడప :రాముడికి లక్ష్మణుడు ఎలాగో తన తండ్రి వైఎస్ఆర్‌కు వివేకా అలా ఉండేవారని , లక్ష్మణుడిలాంటి తన చిన్నాన్నను దారుణంగా చంపేశారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. కడప జిల్లాలో వైఎస్ షర్మిల దూకుడు పెంచారు. తన సోదరుడు, సీఎం జగన్ టార్గెట్గా విమర్శలు దంచుతున్నారు. కడప జిల్లా పెద్దముడియం మండలం సుద్దపల్లి గ్రామం నుంచి గురువారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వివేకానంద చనిపోయి 5 ఏళ్లు గడిచాయి, ఇంత వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. .'తన చిన్నాన్నను గొడ్డలితో ఏడు సార్లు క్రూరంగా హత్య చేశారని, ఎవరు చంపారో అందరికీ తెలుసని షర్మిలా అన్నారు.

### సీబీఐ వద్ద ఆధారాలున్నాయి..

ఈ హత్యకు సంబంధించి సీబీఐ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని. అవినాష్ రెడ్డి నిందితుడనే సాక్ష్యాలు ఉన్నాయని ఆమె అన్నారు. వైఎస్ఆర్ తమ్ముడు చనిపోయాడు, హంతకులను సీఎం జగన్ కాపాడుతున్నారని, అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని చూస్తే కర్నూలులో కర్ఫ్యూ వాతావరణాన్ని సృష్టించారని షర్మిల ఆరోపించారు. అరెస్ట్ కాకుండా జగన్ రెడ్డి అడ్డు పడ్డాడని, హంతకులను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ' హత్య జరిగిన సమయంలో సీబీఐ విచారణ కావాలని అడిగారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఐ విచారణ వద్దన్నారు. సీబీఐ విచారణ అంటే జగన్ ఎందుకు బయపడుతున్నారు, అని షర్మిల ప్రశ్నించారు.

# కళ్యాణానికి గోటి తలంబ్రాలు, భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేసిన రామకోటి రామరాజు

## రామకోటి రామరాజు దంపతులను అభినందించిన ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

గజ్వేల్,మే,02,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా గజ్వేల్ రామాలయంలో జరిగే సీతారాముల,పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు వాడాలని వేలాది భక్తులచే ఓలిపించి, తొలిసారిగా గోటి తలంబ్రాలను,మరియు భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు, మరియు ఏమెల్సీ యాదవరెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దేవాలయ ప్రధానర్చకులు అయిన బీటుకూరి శ్రీనివాసాచార్యులు,మటం శివకుమార్,చాడ నందబాల శర్మ లకు రామాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏమెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచల సీతరాములకు గోటి తలంబ్రాలు అందజేసి అదే ఆధ్యాత్మిక ఉత్సాహంతో గజ్వేల్ సీతారాముల,పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి కూడా గోటి తలంబ్రాలు అందించడం రామకోటి రామరాజు కృషి,పట్టుదల, అంతకుమించి రామభక్తి ఉండడం భద్రాచలం దేవస్థానం రామదాసుగా కీర్తించడం మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. నాటి కల్యాణ చరిత్రను నేడు సకారం చేయడం సంతోషకరం అన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మన పూర్వికులు భద్రాచలంలో కళ్యాణం తిలకించి ఆ కల్యాణ ముత్యాల తలంబ్రాలు తీసుకొని గజ్వేల్ కు కాలినడక వచ్చేసరికి 15 రోజులు సమయం పట్టిందని ఆ ముత్యాల తలంబ్రాలతోనే కళ్యాణం జరిపేవారన్నారు. నేడు ముత్యాల తలంబ్రాలను అందజేసి ఆ చరిత్రను రామకోటి రామరాజు చరితార్థం చేశాడన్నాడు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామభక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చని రామకోటి రామరాజు



నిరూపించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా భద్రాచల ముత్యాల తలాంబ్రాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

---



## రఘురాం రెడ్డిని గెలిపించాలి

### వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట,ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని ఖమ్మం నగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఈ సందర్భంగా కాసేపు రామ సహాయం రఘురాం రెడ్డి తో చర్చించి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం రఘురాం రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు తలపెట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నటువంటి వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ ని రామ సహాయం రఘురామిరెడ్డి అభినందించారు.

## కాశీలో శ్రీ మహా రుద్ర యాగం నిర్వహించిన మర్కుక్ గ్రామ పురోహితులు



గజ్వేల్,మర్కుక్,మే,02,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం గ్రామ పురోహితులు బ్రహ్మ శ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ శ్రీ మహాలింగార్చన సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ మహా రుద్ర యాగం కాశీలో నిర్వహించారు. లోక కళ్యాణాన్ని కోరుకుంటూ జగత్ కళ్యాణ కారకుడైన శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథుడి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ భావానంద భారతి స్వామి వారి సంపూర్ణ ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహముతో శ్రీ మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని 2వ తేదీ మే గురువారము ప్రారంభించినారు. ఈ కార్యక్రమము 6వ తేదీ మే సోమవారం వరకు ఐదు రోజులు వరకు నిర్వహించబడునని గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ తెలిపినారు. ఇంతటి మహదవకాశాన్ని తమకు ప్రసాదించినందుకు ఆ కాశీ విశ్వేశ్వరుడిని లోకాన్ని చల్లగా చూడమని ప్రార్థించినారు.

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజారిటితో గెలిపించాలి

### జనగాం జిల్లా తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ .




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట వచ్చే వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు తో పట్టభద్రులు గెలిపించాలని జనగాం జిల్లా సీనియర్ తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు, ఈరోజు ఉదయం తీన్మార్ మల్లన్న ను అయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలవగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగాం జిల్లా అంటే నాకు ఎనలేని ప్రేమ అని ఎమ్మెల్సీ గా గెలవగానే జిల్లా లోని ప్రతి పట్టభద్రునికి అన్ని విధాలా అండగా ఉంటానని అయన అన్నారని శ్రీనివాస్ తెలిపారు, గతం లో ప్రజా సమస్యల పై పోరాటం లో భాగంగా ఎన్నో కేసులను ఎదుర్కొని పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ముందుకు వస్తున్న తరుణం లో భారీ మెజారిటీ తో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని తుప్పతి శ్రీనివాస్ అన్నారు, కార్యక్రమం లో నాయకులు మచ్చ సందీప్ , గుండె శ్రీశైలం , ఓరుగంటి ప్రసాద్ రెడ్డి ,రాకేష్ రెడ్డి , రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయంలో చదువుకోవడం విద్యార్థులు శాపమా

మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా



విశ్వవిద్యాలయంలో చదువుకోవడం విద్యార్థులు శాపమా అనే ఏబీవీపీ తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్ అన్నారు యూనివర్సిటీ అధికారుల అనాలోచిత తో విద్యార్థులు భవిష్యత్తు ప్రశ్నార్థికమ్మ అవుతుంది పదేలుగా నిరీక్షణ పోరాటాల అనంతరం ఉద్యోగులు నోటిఫికేషన్ విడుదల చేయడంతో విద్యార్థులు తమ ఆకాంక్షలు నెరవేర్చుకునేందుకు పరీక్షలకు సన్నద్ధమవుతుంటే యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల కడుపుపై కొట్టే ప్రయత్నం చేస్తున్నారు

## సాయి కృష్ణ కాలనీలో జరిగిన గడపగడప ప్రచారం




మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

గౌరవ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి గారి ఆదేశాల మేరకు,ఈరోజు ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గారి గెలుపునకు రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వరావు గారి ఆధ్వర్యంలో సాయి కృష్ణ కాలనీ,సాయి వెంకట్ కాలనీ,కెసీఆర్ నగర్ వరకు ఇంటింటి ఎన్నికల ప్రచార పాదయాత్ర లో పాల్గొన్న ఉప్పల్ నియొజకవర్గ ఎన్నికల జాంగిర్ ఇంచార్జరి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు,ఈరోజు ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు ఆధ్వర్యంలో సాయి కృష్ణ కాలనీ,సాయి వెంకట్ కాలనీ,కెసీఆర్ నగర్ వరకు ఇంటింటి ఎన్నికల ప్రచార

గౌరవ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు,ఈరోజు ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గౌరవ ఉప్పల్ శాసనసభ్యులు లిబండారి లక్ష్మా రెడ్డి గారి ఆదేశాల మేరకు,ఈరోజు ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గారి గెలుపునకు రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు గారి ఆధ్వర్యంలో సాయి కృష్ణ కాలనీ,సాయి వెంకట్ కాలనీ,కెసీఆర్ నగర్ వరకు ఇంటింటి ఎన్నికల ప్రచార పాదయాత్ర లో పాల్గొన్న ఉప్పల్ నియొజకవర్గ ఎన్నికల లిఇంచార్జ్ జహంగీర్ పాషా పాల్గొనడం జరిగింది... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు - మధుసూదన్ రెడ్డి ,సంపత్ రావు, శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ జాంగిర్ రావు,చాంద్ పాషా,జహంగీర్, శ్రీకాంత్ గౌడ్,డాన్ శ్రీను,శంకర్ అన్న ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,మనీష్ ,సాగర్,వెంకటేష్ చారి రవి,చేగురి శ్రీను,ఆనంద్ యదవ్,టోనీ,అపీల్ శ్రీనివాస్,రామచంద్ర చారి,గొపి చారీ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి,సీమా ఆశోక్ ,నవీన్ ,నందు , రాజు,మారుతీ ,ప్రేమ్,లడ్డు,కుతుబ్ పాషా, సాయి కృష్ణ కాలనీ వాసులు, బాలకృష్ణ, రఫీ ,షరీఫ్, బాలరాజు, చారి, రాజు, సంధ్య ,జానకి,స్వప్నా ,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల,విజయలక్ష్మి , అమితా బేగం, భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కార్నర్ మీటింగ్ ఫుల్ సక్సెస్

### - ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
### - బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ ఫుల్ సక్సెస్ చేసినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు పాల్గొన్న కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయడానికి కృషిచేసిన ప్రజాప్రతినిధులకు,గ్రామ శాఖ అధ్యక్షులకు , నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. కార్నర్ సభకు కదిలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్,కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని అన్నారు. బచ్చన్నపేట మండలంలో , అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి జరిగిందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి, గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుడలే కదిలి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి సంక్షేమ పథకాలకు మారుపేరు కాంగ్రెస్ అని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం చేస్తామని తెలియజేశారు.



మద్దూరు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉట్ల శ్రీధర్ రెడ్డి



మద్దూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం

## మద్దూర్ మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి మద్దూరు మండలం.

సిద్దిపేట జిల్లామద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించినట్లు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మేక మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం పూర్తిస్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ విధానాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలుపుతూ, ఈ కింది సభ్యులను వారు నియమించారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఉట్ల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ముత్యాల మనోహర్, ఈర్రి రాజిరెడ్డి, కార్యదర్శిగా జీడికంటి సురేష్, బూరుగు శంకర్ గౌడ్, కోశాధికారిగా దొంతి రాజిరెడ్డి, అధికార ప్రతినిధిగా మఠం భద్రయ్య, మరియు కార్యవర్గ సభ్యులుగా మేక కృష్ణయ్య, కామెడీ మహిపాల్ రెడ్డి, వేల్పుల యాదయ్య, చల్ల నరసింహారెడ్డి ఈక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, కూరెళ్ళ బాలయ్య గౌడ్, మేకల శ్రీనివాస్,లను నియమించినట్లు తెలిపారు. పూర్తిస్థాయి కమిటీ నియమించినందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ దిశగా కృషి చేస్తామని అన్నారు.

## కోటపల్లి మండలంలో బీజేపీ కార్నర్ మీటింగ్

మన సాక్షి గొంతుక మే 02(చెన్నూర్)







బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ గారు కోటపల్లి బీజేపీ మండల అధ్యక్షులు మంత్రి రామయ్య గారి అధ్యక్షతన జరిగిన బీజేపీ కార్నర్ మీటింగ్ బీజేపీ కి మద్దతుగా భారీ సంఖ్యలో జనం పాల్గొని బీజేపీకి మద్దతు తెలిపారు అదే విధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత గారు బీజేపీ సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్ గారు బీజేపీ జిల్లా కన్వీనర్ అక్కల రమేష్ గారు ఎంఆర్పీస్ మంచిర్యాల అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య గారు పాల్గొన్నారు గోమాస శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఇవ్వాళ భారత దేశం బాగుండాలి అంటే కేంద్రం లో బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ గారే ఉండాలి కాబట్టి కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి నన్ను పెద్దపల్లి ఎంపీ గా నన్ను గెలిపించి నరేంద్ర మోడీ గారికి కానుకగా పంపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కోటపల్లి మండల బీజేపీ ఇంచార్జి కాశెట్టి నాగేశ్వర్ రావు గారు కోటపల్లి మండల బీజేపీ వైస్ ప్రెసిడెంట్ వడ్లకొండ రాజేష్ మండలం జనరల్ సెక్రటరీ పెద్దింటి లక్ష్మణ్ కొండగొర్ల రాజేందర్ కొల్లూర్ మాజీ సర్పంచ్ రాజగోడ్ ఉడుత రాజబాపు బీజేపీ మండల కార్యదర్శి సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రవణ్ రాళ్లబండి స్వామి గారు దుర్గం నర్సింహులు చంద్రయ్య, చిట్యాల మొండి ఎస్ టీ మోర్చా కోడిపే మహేష్,శ్రీశైలం,సాయి,రాకేష్ బాపు మరియు బీజేపీ కోటపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ గారే రమేష్ బాబు సీనియర్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘనంగా సన్మానం

మన సాక్షి గొంతుక మే 2 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ






దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ ఫలితాలలో 10 జి పీ ఏ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వారికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ తిమ్మాపురం చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి పాల్గొని అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెనకబడ్డ ప్రాంతంలో మధ్యతరగతి నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి సాధారణ మైనటువంటి స్కూల్లో కళాశాలలో చదివి రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరచడం గర్వకారణం అని కొనియాడారు. ముందు ముందు అనేక ఉన్నత చదువులు చదివి సమాజానికి,సంఘానికి, సమాజ శ్రేయస్సుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి సంఘానికి, సమాజానికి ప్రతిభావంతులుగా పేరుగాంచాలని కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు సన్మానం పొందిన వారిలో టి. హఫసా తబస్సుమ్ 982/1000 ( బైపిసి), వి. శ్రీ వసుద 962/1000(ఎంపీసీ), కె. తనుశ్రీ 843/1000(ఎం ఈ సీ)భవిత కాలేజ్,పీ.పూజిత 975/1000(సి ఎస్సీ) ఏ. మేఘన 944/1000(ఎంపీసీ), టి. శ్రావణి 941/1000(హెచ్ ఈ సి), జి.శివాని 927/1000(ఓ ఏ) ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,10 జి పీ ఏ సన్మాన గ్రహీతలు ఏ. రిషిత(టి ఎస్ డబ్లూ ఆర్ ఎస్ జే జి) కొండమల్లేపల్లి, జి. మనస్విని, వేణు గుండబోయిన( ఎస్ పి ఆర్)దేవరకొండ, అయేషా సిద్ధిఖ,అయేషా అంజూమ్, పి.అక్షయ ( కృష్ణవేణి టాలెంట్ స్కూల్)దేవరకొండ,ఎన్. నక్షత్ర రాథోడ్ ( బ్రిలియంట్ )దేవరకొండ,కె.కావేరి, ఎన్. సోనియా, యం. సౌందర్య, ఎస్. స్పందన (టి టీ డబ్లు యు అర్ జే సి జి) సి ఓ ఈ దేవరకొండ, ఎన్. జీవన్ ( జడ్పీహెచ్ఎస్ స్కూల్ బాయ్స్ )దేవరకొండ, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య, ఎన్ వి టి, కూరెళ్ళ కృష్ణమాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య, అంకం చంద్రమౌళి, యేకుల సురేష్, బుచ్చయ్య, ఇరగదిండ్ల కృష్ణ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సీ.రాజ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల మరియు పాఠశాల సిబ్బంది, పేరెంట్స్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# దామరకుంటలో బిజెపి కార్నర్ మీటింగ్

## మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవని రఘునందన్ రావు గెలుపు ఖాయం

గజ్వేల్,మర్కుక్, మే,02,మనసాక్షి గొంతుక



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో బుధవారం రాత్రి సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లురామిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లు రామిరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో మరోసారి అధికారంలోకి రాబోతుందన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశంలో విశ్వ గురువుగా అభివృద్ధి చెందిందన్నారు. అదేవిధంగా భారతదేశం పచ్చగా పది కాలాలు ఉండాలంటే యువత అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అంతే కాకుండా కరోనాకాలంలో ప్రపంచ దేశాలకు కరోనా టీకాలు అందించి విశ్వ గురువు అనిపించుకుంది అని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రామిరెడ్డి,సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య,ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్,కొమురయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్,మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా మరియు బిజెపి నాయకులు కుంట సత్యం, దామరకుంట బూత్ అధ్యక్షులు బోయిని రాజు, సిహెచ్ రాజు,ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోపాల్,బీసీ మోర్చా అధ్యక్షులు పంజ మధు,కార్యదర్శి మహేందర్,ఎన్ వెంకటేష్,సిహెచ్ నరసింహులు,ఆంజనేయులు, గుట్ట కింది మల్లేశం,టీ. రాములు,అర్.ఐలేని,ఇ బాలరాజు,శీను,పత్తి మల్లేష్ పాల్గొన్నారు.

# ఇప్పలగూడెంలో ఉపాధి కూలీల వద్ద బిఆర్ఎస్ ప్రచారం

## మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం-ఎంపీపీ పాండుగౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం

గజ్వేల్,మర్కుక్,మే,02,మనసాక్షి గొంతుక



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పని వద్ద మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి మద్దతుగా ఉండాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన ఎంపీపీ పాండు గౌడ్,జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయండి భారతదేశంలో గజ్వేల్ కి గుర్తింపు తీసుకువచ్చింది ముమ్మాటికి కేసీఆర్ అని అలాంటి కెసిఆర్ ఈ పార్లమెంట్ ఎన్నికలలో మన మెదక్ అభివృద్ధికై ప్రశ్నించే గొంతుకగా ఉన్నత చదువులు చదివిన వెంకట్రామిరెడ్డిని ఎన్నికల్లో నిలబెట్టడం జరిగిందని,భారీ మెజారిటీతో గెలిపించుకునే నైతిక బాధ్యత మనందరిపై ఉందని ప్రజలను కోరారు. కెసిఆర్ అన్ని విధాలుగా ఆలోచించి విద్య వ్యవస్థ పై ఎంతో అనుభవం కలిగిన వెంకట్రామిరెడ్డిని మన పార్లమెంట్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబెట్టారని అంతే నమ్మకంతో ఈ ఎన్నికల్లో మనం వెంకట్రామిరెడ్డి నీ గెలిపించుకోవాలని,తన సొంత నిధులతో 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు, మరియు ఉన్నత చదువులు చదువుకోవాలని పట్టుదల ఉన్నవారికి ఉచిత విద్య,కోచింగ్ సెంటర్లు మరియు ఉచిత వైద్యం అందిస్తానని తెలుపడం అభినందనీయమని అన్నారు. ఇవన్నీ విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ వాస్తవ విషయాలను గ్రహించి వెంకట్రామిరెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజు,మంద నర్సారెడ్డి, సిద్ధారెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్దాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం

- వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రిప్పల స్వామి ముదిరాజ్



గజ్వేల్,జగదేవపూర్,మే,02,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం ముద్దపుర్ గ్రామం లో బీఎస్ఆర్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి,మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. మెదక్ లో జరిగిన అభివృద్ధి మొత్తం బీఆర్ఎస్ తోనే జరిగింది. గత ప్రభుత్వం చేసిన కుల సంఘాలు నూతన గ్రామ పంచాయతిలు కొత్త జిల్లాలు,మండలు క్రీడ ప్రాంగణాలు పార్కులు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగినవి,కాంగ్రెస్ బీజేపీ నాయకులు చెపుతున మాటలు నమ్మొదుఅని గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు కు ఓటు వేసి మెదక్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని గెలిపించాలని ప్రజాప్రతినిధులు ప్రజలను కోరారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు అన్నారని అన్నారు. ఈ కార్యక్రమని ఉద్దేశించి గ్రామ అధ్యక్షులు రిప్పల స్వామి ముదిరాజ్ మాట్లడుతూ పార్లమెంట్ రేపు జరుగబోయే ఎన్నికల లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి,గెలువు ఖాయంఅనీ అన్నారు. కాంగ్రెస్ 100 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిందని,మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు. కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూ.లతో పాటు తులం బంగారం. 500 రూ.లకే..గ్యాస్ సిలిండర్. 2 లక్షలు రుణ మాఫీ. చేస్తామని చెప్పి ఇవ్వలేదుఅని అన్నారు. కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్స్ ఛైర్మన్ అమరేందర్,మాజి ఎంపిటిసి కొల సద్గుణ,చిన్న వేంకట్ రెడ్డి,అదిరాములు, మంద మహేశ్,జైపాల్ రెడ్డి,గౌటి సంపత్,కొల శ్రీను, ఎంపిటిసి భూముల గౌడ్, శంకర్,గోడుగు కిషన్,గుండు నర్సింలు,సాయి,శ్రీను,చందు, శ్రీకాంత్,అరుణ్, అంజనేయులు,ప్రభాకర్, నరేష్,మల్లం ఐలయ్య, స్వామి,బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో దద్దరిల్లిన కాంగ్రెస్ ప్రభంజనం

ఘట్కేసర్ 2 మే (మన సాక్షి గొంతుక)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో, అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్, శివారెడ్డి కూడా హనుమాన్ టెంపుల్ నుండి ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా వరకు, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ... మల్కాజ్గిరి జనరల్ సీట్లో లక్ష మెజార్టీతో గెలిచిన ఘనత నాకే దక్కిందని, అలాగే నన్ను గెలిపించినట్టే మంచి మనసున్న మనిషి మన సునీతమ్మ ను కూడా గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన అన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు గ్యారంటీలతో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు, దేశవ్యాప్తంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని. మల్కాజ్గిరి లో ఎన్ని కుట్రలు చేసినా, ఈసారి తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, టిపిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాపోలు రాములు, సింగిరెడ్డి రామిరెడ్డి, భాను ప్రకాష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ కుమార్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ కడుపోల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ జావీద్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, జాఫర్ హుస్సేన్, రహిమాన్, ఖయ్యూం మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘట్కేసర్ లో కుల వర్గపోరుతో, సీనియర్ దళితులను, మైనార్టీలను దూరం పెడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఘట్కేసర్ 2 మే (మన సాక్షి గొంతుక)



ఘట్కేసర్ మున్సిపల్ లో గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని వీడకుండా, కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు జెండాలు మోసి, పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడుతున్న నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకుండా, ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ... దళిత, మైనార్టీ నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకుండా, గడికొక పార్టీని మార్చే వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈరోజు ఘట్కేసర్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు మైనార్టీ నాయకులు అజ్మీర్ నుండి దేవుని చదర్ తీసుకొచ్చి ఆమెకు కప్పుదామని పోతే కప్పకుండా అడ్డుకున్నారని. మేడ్చల్ నియోజకవర్గం లో వర్గ పోరు నడిపిస్తున్నాడని దళిత మరియు మైనార్టీ నాయకులు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్చార్జ్ అయిన తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణం. ఆయన చేసిన వర్గ పోరు వల్లనేనని. ఇప్పుడు కూడా ఈ పార్లమెంటు ఎన్నికల్లో అదే ధోరణిలో వర్గ పోరు మొదలుపెట్టడని. ఇదే విధంగా ముందుకు సాగితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలం తప్పదని దళితులు మైనార్టీలు ఆవేదన వ్యక్తం చేశారు. అయినా గాని దళితులు, మైనార్టీలు, ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కష్టపడతామని, మల్కాజ్గిరి పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి పార్లమెంట్ సీటును, బహుమతిగా ఇస్తామని వారన్నారు. మేము పుట్టింది కాంగ్రెస్ పార్టీ లోనే, ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడతామని, వీళ్ళకిలాగా అవసరం కొద్దీ పార్టీలు మార్చే రకం కాదని ఆవేదం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి ఎంఏ రెహమాన్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అశ్రాఫ్ అలీ, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ జావిద్, ఘట్కేసర్ మున్సిపల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీర్జా ఫరూక్ బేగ్, బాబు, టి. మల్లేష్, సయ్యద్ మహమ్మద్, ఖయ్యూం, రఫీక్, జబ్బర్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తి గ్రామంలో బీజేపీ గడపగడప ప్రచారం

## మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవని రఘునందన్ రావు గెలుపు ఖాయం

గజ్వేల్,మర్కుక్, మే,02,మనసాక్షి గొంతుక



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఆధ్వర్యంలో బిజెపి గడపగడప ప్రచారం చేయడం జరిగింది. మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం కోసం మరియు గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. మెదక్ ఎంపీ అభ్యర్థి ఉద్యమ నేత రఘునందన్ రావు చేసిన సేవలు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించలని గడప గడప ప్రచారం జోరుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మొర్సు కిషోర్ రెడ్డి,సీనియర్ నాయకులు బోయిని కుమార్, కుంట సత్యం,మహేందర్, గోపాల్,పాములపర్తి బూత్ అధ్యక్షులు స్వామి గౌడ్, చిన్నబోయిన రాజు,కేటీల్ఆర్ రాజు,లెంకల సురేష్ బీసీ మోక్ష అధ్యక్షుడు శ్రీనివాస్ వివిధ గ్రామాల అధ్యక్షులు,భూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘట్కేసర్ లో దద్దరిల్లిన కాంగ్రెస్ ప్రభంజనం

ఘట్కేసర్ 2 మే (మన సాక్షి గొంతుక)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో, అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్, శివారెడ్డి కూడా హనుమాన్ టెంపుల్ నుండి ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా వరకు, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ... మల్కాజ్గిరి జనరల్ సీట్లో లక్ష మెజార్టీతో గెలిచిన ఘనత నాకే దక్కిందని, అలాగే నన్ను గెలిపించినట్టే మంచి మనసున్న మనిషి మన సునీతమ్మ ను కూడా గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన అన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు గ్యారంటీలతో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు, దేశవ్యాప్తంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని. మల్కాజ్గిరి లో ఎన్ని కుట్రలు చేసినా, ఈసారి తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, టిపిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాపోలు రాములు, సింగిరెడ్డి రామిరెడ్డి, భాను ప్రకాష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ కుమార్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ కడుపోల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ జావీద్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా





అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, జాఫర్ హుస్సేన్, రహిమాన్, ఖయ్యూం మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో కుల వర్గపోరుతో, సీనియర్ దళితులను, మైనార్టీలను దూరం పెడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఘట్కేసర్ 2 మే (మన సాక్షి గొంతుక)





ఘట్కేసర్ మున్సిపల్ లో గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని వీడకుండా, కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు జెండాలు మోసి, పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడుతున్న నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకుండా, ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ... దళిత, మైనార్టీ నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకుండా, గడికొక పార్టీని మార్చే వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈరోజు ఘట్కేసర్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు మైనార్టీ నాయకులు అజ్మీర్ నుండి దేవుని చదర్ తీసుకొచ్చి ఆమెకు కప్పుదామని పోతే కప్పకుండా అడ్డుకున్నారని. మేడ్చల్ నియోజకవర్గం లో వర్గ పోరు నడిపిస్తున్నాడని దళిత మరియు మైనార్టీ నాయకులు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్చార్జ్ అయిన తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణం. ఆయన చేసిన వర్గ పోరు వల్లనేనని. ఇప్పుడు కూడా ఈ పార్లమెంటు ఎన్నికల్లో అదే ధోరణిలో వర్గ పోరు మొదలుపెట్టడని. ఇదే విధంగా ముందుకు సాగితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలం తప్పదని దళితులు మైనార్టీలు ఆవేదన వ్యక్తం చేశారు. అయినా గాని దళితులు, మైనార్టీలు, ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కష్టపడతామని, మల్కాజ్గిరి పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి పార్లమెంట్ సీటును, బహుమతిగా ఇస్తామని వారన్నారు. మేము పుట్టింది కాంగ్రెస్ పార్టీ లోనే, ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడతామని, వీళ్ళకిలాగా అవసరం కొద్దీ పార్టీలు మార్చే రకం కాదని ఆవేదం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి ఎంఏ రెహమాన్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అశ్రాఫ్ అలీ, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ జావిద్, ఘట్కేసర్ మున్సిపల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీర్జా ఫరూక్ బేగ్, బాబు, టి. మల్లేష్, సయ్యద్ మహమ్మద్, ఖయ్యూం, రఫీక్, జబ్బర్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# క్యామ గెలుపు అభివృద్ధికి మలుపు

## మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దే సిద్ధిలింగం



మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు యాదవ్,జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దే సిద్ధిలింగం అన్నారు. గురువారం జనగాం మండలంలోని పెంబర్తి, సిద్దెంకి గ్రామాలలో కుల సంఘాల నాయకులతో మాట్లాడారు. సిద్దెంకి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మడిపల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి క్యామ మల్లేశంను అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని రైతు బంధు,రైతు రుణమాఫీ కావడం లేదు అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం వారం రోజుల్లోనే రైతు రైతులకు రైతుబంధు వేయడం జరిగిందన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన సాగిస్తుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు వజ్జ పరుశరాములు,కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ రవి,బండ భాస్కర్,సత్తయ్య, జూకంటి బీరయ్య,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పుప్పాల మల్లయ్య,కరుణాకర్,గాజుల నరేష్ యాదవ్,బోల్ల అంజయ్య,బాల్ నర్సయ్య,నగేష్,బీదని సత్తయ్య, సిద్ధులు,రవి తదితరులు పాల్గొన్నారు.



# పాములపర్తి గ్రామంలో బీజేపీ గడపగడప ప్రచారం

## మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవని రఘునందన్ రావు గెలుపు ఖాయం

గజ్వేల్,మర్కుక్,మే,02,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఆధ్వర్యంలో బిజెపి గడపగడప ప్రచారం చేయడం జరిగింది. మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం కోసం మరియు గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. మెదక్ ఎంపీ అభ్యర్థి ఉద్యమ నేత రఘునందన్ రావు చేసిన సేవలు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించలని గడప గడప ప్రచారం జోరుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మొర్సు కిషోర్ రెడ్డి,సీనియర్ నాయకులు బోయిని కుమార్, కుంట సత్యం,మహేందర్, గోపాల్,పాములపర్తి బూత్ అధ్యక్షులు స్వామి గౌడ్, చిన్నబోయిన రాజు,కేటీల్ఆర్ రాజు,లెంకల సురేష్ బీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్ వివిధ గ్రామాల అధ్యక్షులు,భూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# లయన్స్ క్లబ్ రఘునాథపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక







మన సాక్షి గొంతుక/ రఘునాథపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు పండి శంకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న జూలై నుంచి ప్రారంభం కానున్న నూతన లయన్ సంవత్సరానికి ఈ కార్యవర్గం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు అని 320ఎఫ్ జిల్లా గవర్నర్ కె.వెంకట్ రెడ్డి గారి సూచనమేరకు ఈ ఎన్నిక జరిగినట్లు శంకర్ రెడ్డి తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ కందుల అనిల్ కుమార్ , కార్యదర్శిగా కరిమికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి గా కోళ్ళ రాజు గౌడ్ ఉపాధ్యక్షులు గా మినుముల శ్రీనివాస్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న సంవత్సరం 320 ఎఫ్ జిల్లా పరిధిలో రఘునాథపల్లి క్లబ్ నుండి జిల్లా స్థాయిలో రీజియన్ చైర్మన్ గా మర్కాల యాదిరెడ్డి గారు జోన్ చైర్మన్ గా కూరెళ్ళ ఉపేందర్ గుప్త గారి కీ ఏక కాలంలో ప్రాతినిధ్యం లభించటం గర్వకారణం అని క్లబ్ అడ్మిన్ పూర్వ జోన్ చైర్మన్ లయన్ గంద్ర శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు శామిషెట్టి శంకరయ్య, ఇతర సభ్యులు లక్ష్మణ్, రవికుమార్, రహీం,కడారి శ్రీనివాస్, మునిరాజ్, కరుణాకర్ ట్రెసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

మండలంలోని శామీర్ పేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి పథకం గురించి వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వల నర్సింగరావు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి తాండ్ర రాములు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కడకంచి వీరమల్లు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ బత్తుల లక్ష్మీనారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి ఆనందం,మహిళా అధ్యక్షురాలు తాండ్ర కౌసల్య,జిట్ట బాల కుమార్,యూత్ నాయకులు లక్ష్మీప్రసాద్,పృథ్వీరాజ్,కరుణాకర్, రాజు,ఉదయ్,రాజు,శ్రీను,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు గంటలకే సుర్రు సుర్రు

46, 45, 44, 43, 42.. ఇవి పరీక్షల్లో స్టూడెంట్స్ ఉత్తీర్ణత సాధించిన వివరాలు కావు.. వేసవిలో సూరీడు దంచికొడుతున్న ఎండల రికార్డులు. ఈ రికార్డు కాస్త మరో మూడు, నాలుగు రోజుల్లో బ్రేక్ అయ్యే ప్రమాదం ఉంది. టెంపరేచర్లు 49 డిగ్రీలకు చేరనున్నాయని, పగటి పూట భగ భఘ మంటలు ఖాయమని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పకృతి ప్రకోపం చూపిస్తోంది. భూమ్మీద వేసవి సెగలను తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. భానుడి భగభగలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఉదయం 7గంటలకే ఎండ చుర్రుమంటోంది. వీధుల్లోకి రావటానికి జనం భయపడిపోతున్నారు. ఏ రోజుకారోజు పొట్ట చేత్తో పట్టుకని పనులకు వెళ్లే కూలీనాలీ జనం ఉస్సూరు మంటున్నారు. పలువురు దాతలు ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే నీళ్ల కుండలు ఖాళీ అవుతున్నాయి. పదేళ్ల కిందటి వేసవి టెంపరేచర్ల రికార్డు పునరావృతం అయ్యింది.


## హై లెవల్‌కి చేరిన టెంపరేచర్లు

**రాత్రి పదిగంటలు దాటినా తగ్గని వడగాలి**

**పదేళ్ల నాటి చరిత్ర పునరావృతం**

**బయటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక**

హైదరాబాద్ ప్రతినిధి: ప్రస్తుతం పదేళ్ల కిందటి హైయ్యెస్టు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. పలు జిల్లాలు నిప్పులకొలిమిని తలపిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు మరో 4 రోజుల్లో 49కి చేరొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం బయటకు రావాలంటే జంకుతున్నారు. రాత్రి పది గంటలకూ వడగాలి వెచ్చదని తగ్గటం లేదు. దీంతో జనం ఇళ్ల నుంచి కనీసం బయటకు రావటం లేదు.



# భగ భగల భానుడు!

- హై లెవల్‌కి చేరిన టెంపరేచర్లు
- రాత్రి పదిగంటలు దాటినా తగ్గని వడగాలి
- పదేళ్ల నాటి చరిత్ర పునరావృతం
- తెలంగాణలోని నల్గొండ జిల్లాలో మంటలు
- గుడాపూర్‌లో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- ఏపీలోని పల్నాడులోనూ అత్యధికం
- 6వ తేదీ వరకూ ఇదే తీవ్రత ఉంటుంది
- బయటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

46, 45, 44, 43, 42.. ఇవి పరీక్షల్లో స్టూడెంట్స్ ఉత్తీర్ణత సాధించిన వివరాలు కావు.. వేసవిలో సూరీడు దంచికొడుతున్న ఎండల రికార్డులు. ఈ రికార్డు కాస్త మరో మూడు, నాలుగు రోజుల్లో బ్రేక్ అయ్యే ప్రమాదం ఉంది. టెంపరేచర్లు 49 డిగ్రీలకు చేరనున్నాయని, పగటి పూట భగ భగ మంటలు ఖాయమని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిస్తోంది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పకృతి ప్రకోపం చూపిస్తోంది. భూమ్మీద వేసవి సెగలను తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. భానుడి భగభగలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఉదయం 7గంటలకే ఎండ చుర్రుమంటోంది. వీధుల్లోకి రావటానికి జనం భయపడిపోతున్నారు. ఏ రోజుకారోజు పొట్ట చేత్తో పట్టుకని పనులకు వెళ్లే కూలీనాలీ జనం ఉస్సూరు మంటున్నారు. పలువురు దాతలు ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే నీళ్ల కుండలు ఖాళీ అవుతున్నాయి. పదేళ్ల కిందటి వేసవి టెంపరేచర్ల రికార్డు పునరావృతం అయ్యింది.

హైదరాబాద్

ప్రస్తుతం పదేళ్ల కిందటి హైయ్యెస్టు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. పలు జిల్లాలు నిప్పులకొలిమిని తలపిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు మరో 4 రోజుల్లో 49కి చేరొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం బయటకు రావాలంటే జంకుతున్నారు. రాత్రి పది గంటలకూ వడగాలి వెచ్చదని తగ్గటం లేదు. దీంతో జనం ఇళ్ల నుంచి కనీసం బయటకు రావటం లేదు.





భారతీయ వాతావరణ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రావణి

### విస్తరించిన ద్రోణి.. ఉరుములు, మెరుపులతో వానలు

ఈశాన్య బంగ్లాదేశ్‌పై తుపాన్ ప్రభావం ఉంది. బీహార్ నుంచి నాగాలాండ్ వరకు ద్రోణి విస్తరించి ఉంది. ఈశాన్య అసోం మీద తుఫాన్ ప్రభావం ఉంది. బంగాళాఖాతం నుంచి ఈశాన్య భారత దేశం వరకు బలంగా వీస్తున్నాయి. దీంతో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాల, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని అధికారులు వివరించారు.

### ఈ నాలుగు రోజులూ జాగ్రత్త.. బయటకు రావొద్దు

మే నెలలో మరింత అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని సూచించింది. ఈ నెల 6వ తేదీ వరకు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ సూచించింది. మే 4వ తేదీ వరకు జార్ఖండ్‌లో.. మే 3వ తేదీ వరకు కేరళ, తమిళనాడులో ఎండల తీవ్రత ఉంటుంది. మే 5వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్, ఒడిశా, గుజరాత్, మహారాష్ట్రలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.

### తెలంగాణలో తల్లడిల్లుతున్న జనం

తెలంగాణలోని నల్గొండ జిల్లాలో గురువారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మధ్యాహ్నం 12 గంటల వరకు గుడపూర్‌లో 46.6 , చందూర్‌లో 46.5, తిమ్మాపూర్‌లో 46.4 (నల్గొండ), వెల్గటూర్ 46.4 (జగిత్యాల), ముత్తారం 46.4 (పెద్దపల్లి), మంగంపేట్ 46.5 (ములుగు), భద్రాచలం 46.5 (భద్రద్రి కొత్త గూడెం), మహబూబ్ బాద్, వనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట్, నాగర్ కర్నూల్, మునగాల 46.5 (సూర్యాపేట్), ఖానాపూర్ 46.4 , వైరా 46.4 (ఖమ్మం) ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నిజమాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీస్తున్నాయి .

### ఏపీలో జనం బేజారు

పల్నాడు జిల్లా కొప్పునూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తిరుపతి జిల్లాలోని మంగనెల్లూరులో 46, ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో 45.8 డిగ్రీలు, నంద్యాల జిల్లా బనగానపల్లె, నెల్లూరు జిల్లా మర్రిపాడులో 45.7 డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పదేళ్ల తర్వాత చిత్తూరు జిల్లా కొత్తపల్లిలో 45.6, ప్రకాశం జిల్లా ఎండ్రవల్లిలో 45.5, కడప జిల్లా సింహాద్రిపురంలో 44.9, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 44.6 , అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 44.5, కర్నూలు జిల్లా పంచలింగాలలో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది . రాష్ట్రంలోని 21 జిల్లాలో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం. రేపు (శుక్రవారం) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలోని 265మండలాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏప్రిల్ 30వ తేదీ ఉష్ణోగ్రతల్లో పదేళ్ల కాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే 4 రోజుల్లో ఎండ తీవ్రత కొనసాగుతుందని, వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.



TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక






# మహిరా అందాల విందు



బాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన మహిరా శర్మ ఏక్తా కపూర్ తో 2018 లో అరంగేట్రం చేసింది. గత ఏడాది వచ్చిన లెహంబర్గిన్ని లోని నటనకు గాను విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అంతే కాకుండా గత ఏడాది వెబ్ షో బజావో లో కూడా సందడి చేసి ఓటీటీ ప్రేక్షకులనుఉర్రూతలూగించిన విషయం అందరికి తెల్సిందే. బుల్లి తెర సూపర్ హిట్ రియాల్టీ షో హిందీ బిగ్ బాస్ సీజన్ 13 లో కూడా ఈ అమ్మడు సందడి చేసింది. అంతే కాకుండా సీజన్ లో మహిరా ఫైనలిస్ట్ గా కూడా నిలిచింది. బిగ్ బాస్ కి ముందు కూడా బుల్లితెర ప్రేక్షకులకు మహిరా వినోదాల విందును సీరియల్స్ ద్వారా అందించి ఆకట్టుకుంది. నాగిన్, ఏక్తా కపూర్ షో లతో పాటు ఎన్నో మ్యూజిక్ వీడియోల్లో కనిపించింది. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే మహిరా మరోసారి తన క్లీ వేజ్ షో అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. ఈసారి సైడ్ యాంగిల్ లో స్కిన్ షో చేసి చూపు తిప్పుకోనివ్వడం లేదు. ముద్దుగుమ్మ మహిరా శర్మ ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

నటిగా మెల్ల మెల్లగా ఇండస్ట్రీలో బిజీ అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా సినిమాలతో కూడా బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇన్స్టా గ్రామ్ లో ఏకంగా 7.8 మిలియన్ ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న మహిరా శర్మ ఒక్క ఫోటో షేర్ చేస్తే లక్షల మంది లైక్స్ చేయడంతో పాటు నెట్టింట ఆ ఫోటోలు తెగ షేర్ అవుతూ ఉంటాయి. కుర్రకారుకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో మహిరా ఉంది.



# జల కన్య

కన్నడ మూవీ శంకర్ ఐపీఎస్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కేథరిన్ తెర్సా. ఈ అమ్మడు కన్నడం తో పాటు తెలుగు మరియు తమిళం భాషల్లో కూడా సినిమాలు చేసి మంచి గుర్తింపును దక్కించుకుంది. టాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో నటించిన ఈ అమ్మడికి ఇప్పటికి కూడా మంచి క్రేజ్ ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఈ అమ్మడు ఇంకా ఏదో ఒక భాష లో సినిమాలు చేస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక హీరోయిన్ పదేళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో కొనసాగడం అంటే మామూలు విషయం కాదు. ఈ అమ్మడి అందమే ఇన్నాళ్ల ఇండస్ట్రీ జర్నీకి కారణం అని చెప్పుకోవచ్చు. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకునే ఈ అమ్మడు మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈసారి జలకన్య వేషంలో కన్నుల విందు చేసింది. స్విమ్మింగ్ పూల్ లో ఈ అమ్మడు స్విమ్ చేస్తూ కనిపించింది. తడిసిన అందాలతో కేథరిన్ తెర్సా ఫోటోలకు ఇచ్చిన ఫోజ్ లకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. మొదటి సినిమాతో పోల్చితే కేథరిన్ ఇప్పుడు ఇంకాస్త అందంగా ఆకర్షణీయంగా తయారు అయ్యిందని, వయసు పెరుగుతున్నా కొద్ది ఈ అమ్మడి అందం పెరగడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... తెలుగు లో ఈ మధ్య కాలంలో వరల్డ్ ఫేమస్ లవర్, భళా తందానా, బింబిసార, మాచర్ల నియోజకవర్గం సినిమాలతో పాటు పలు సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటించడంతో పాటు కొన్ని సినిమాల్లో ఐటం సాంగ్స్ ని కూడా చేసింది.




## ట్రెండింగ్‌లో హరిహర వీరమల్లు టీజర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు టీజర్ విడుదల కాబోతుంది అని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో హడావిడిగా కనిపిస్తున్న విషయం తెలిసిందే. ఎప్పుడు పూర్తి కావాల్సిన ఈ సినిమా షూటింగ్ చాలాసార్లు వాయిదా పడుతూ వచ్చింది. పవన్ కళ్యాణ్ ఒకవైపు రాజకీయాలతో బిజీగా ఉండడం అలాగే స్క్రిప్ట్ విషయంలో కూడా కొంత భేదాభిప్రాయాలు రావడంతో మరికొంత ఆలస్యమైంది. క్రిష్ దర్శకత్వం వహించినప్పటికీ దీన్ని పూర్తి చేసే బాధ్యతను నిర్మాత కొడుకు జ్యోతి కృష్ణ తీసుకున్నాడు. దర్శకుడు క్రిష్ ప్రతి విషయంలో కూడా చాలా జాగ్రత్తగా తీసుకున్నట్లుగా అర్థమవుతుంది. సగానికి పైగా షూటింగ్ పూర్తి చేయగా నిర్మాత కొడుకు కృష్ణ ఫినిషింగ్ టచ్ ఇవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. అతను ముందు నుంచి కూడా ఈ సినిమా ప్రొడక్షన్లో వర్క్ చేస్తూ ఉన్నాడు. అయితే క్రిష్ ఎందుకు తప్పుకున్నాడు అసలు కారణమేంటి అనే విషయంలో ఇప్పటివరకు మేకర్స్ సరైన క్లారిటీ అయితే ఇవ్వలేదు. ఈ టీజర్ ద్వారా చెప్పిన మరొక గుడ్ న్యూస్ ఏమిటి అంటే ఈ ఏడాదిలోనే సినిమాలను విడుదల చేయాలని అనుకుంటున్నారు.

## పుష్ప 2 ఫస్ట్ సింగిల్ అదుర్స్..

సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న మూవీ పుష్ప2. ఈ సినిమా కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు కూడా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ పాన్ ఇండియన్ మూవీ నుండి ఫస్ట్ సింగిల్ ఫుల్ లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా వచ్చిన పుష్పరాజ్ సాంగ్ ఎలివేషన్ పరంగా బాగుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. పుష్ప 1, పుష్ప 2లో స్వాగ్ పరంగా ఈ రెండు వేరియేషన్స్ ఉన్నాయని సోషల్ మీడియాలో వినిపిస్తోన్న మాట. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన 12 గంటలలోనే కోటి 50 లక్షల వ్యూస్ సాధించ డం విశేషం. "పుష్ప పుష్ప" అంటూ సాగే ఈ పాట సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. ఇక, ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అదిరిపోయే మ్యూజిక్ అందించారు. పుష్ప 2 ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల కానుంది. ఇందులో రష్మిక మంధాన కథానాయికగా నటిస్తోంది.

